క్లుప్తంగా

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): ఎల్లారెడ్డి మండలంలో భిక్కనూర్ గ్రామానికి చెందిన పలువురు నాయకులు ఎమ్మెల్యే జాజాల సురేందర్ సమక్షంలో మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీకాంత్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

రేపు మండల సమాఖ్య సమావేశం

తాడ్వాయి(ఎల్లారెడ్డి): తాడ్వాయి మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో ఈనెల 26న మండల సమాఖ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఐకేపీ ఏపీఎం రవీందర్ మంగళవారం తెలిపారు. గురువారం ఉదయం 10గంటలకు మండల సమాఖ్య అధ్యక్షురాలు యశోదాబాయి అధ్యక్షతన సమావేశం ప్రారంభమవుతుందని, గ్రామ సంఘాల అధ్యక్షులు, సీసీలు, సిబ్బంది సకాలంలో హాజరు కావాలని కోరారు.

హైమాస్ట్ లైట్లు ప్రారంభం



ఎల్లారెడ్డి: మండలంలోని వెంకటాపూర్‌లో హైమాస్ట్ లైట్లను సర్పంచ్ సురేఖ సోమవారం ప్రారంభించారు. జెడ్పీటీసీ నిధులతో గ్రామంలో హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేశారు.

వాటర్‌ప్లాంట్ ఏర్పాటుకోసం విరాళం

ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన డాక్టర్ నాగేశ్వర్‌రావు వెంకటాపూర్‌లో వాటర్‌ప్లాంట్ ఏర్పాటు కోసం విరాళం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సురేఖ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగిన కార్మికుల దీక్షలు



బోధన్: తమ సమస్యల పరిష్కారం కోసం పట్టణంలోని ఎన్డీఎస్ఎల్ ఫ్యాక్టరీ కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం 80వ రోజు కొనసాగాయి. ఈసందర్భంగా కార్మికులు మాట్లాడుతూ.. తమకు రావాల్సిన బకాయి వేతనాలను చెల్లించి, చనిపోయిన కార్మిక కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులు బషీర్, అన్వర్‌మియా ఉన్నారు.

మేడపాటిని కలిసిన బాధితుడు



బోధన్: నవీపేట మండల కేంద్రానికి చెందిన రామకృష్ణ ఉపాధి కోసం మలేషియా వెళ్లి సాంకేతిక కారణాల వల్ల కొన్ని నెలలుగా అక్కడే చిక్కుకుని ఇబ్బందులు పడ్డాడు. ఈ విషయాన్ని స్థానిక బీజేపీ నాయకులు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేడపాటి ప్రకాష్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి రామకృష్ణను ఇటీవల స్వదేశానికి తిరిగిరప్పించారు. ఈనేపథ్యంలో పట్టణంలోని మేడపాటి ప్రకాష్‌రెడ్డిని మంగళవారం రామకృష్ణ కుటుంబసభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

కేంద్ర పథకాలపై ప్రచారం



నవీపేట: మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలపై బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామస్తులతో చాయ్ పే చర్చ కార్యక్రమాన్ని నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో బీజేపీకి ఓటేయాలని ఆయన ప్రజలను కోరారు. నాయకులు ద్యాగ సరిన్, ఆనంద్, వంశీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం



నవీపేట: దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని మార్కండేయ మందిరంలో ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మంగళవారం లక్కీడ్రా నిర్వహించారు. ఈ డ్రాలో మొదటి విజేతగా నిలిచిన మర్రిపెద్ద ప్రసాద్‌కు 2 గ్రాముల బంగారం, రెండో విజేత భీమర్తి స్వాతికి వెండి దేవిప్రతిమను అందజేశారు. నిర్వాహకులు మ్యాక లక్ష్మన్, లోకం నర్సయ్య, ఆడెపు గంగాధర్, గుర్రం రవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దసరా వేడుక



భిక్కనూరులో రావణదహనం



మద్నూర్‌లో రావణ దహనం కార్యక్రమానికి తరలివచ్చిన ప్రజలు

జిల్లా వ్యాప్తంగా సోమవారం దసరా వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాహన, ఆయుధ పూజలతోపాటు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి.. విజయాన్ని కాంక్షిస్తూ శమీ పూజ చేశారు. పలుచోట్ల రావణదహనం కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం సైతం పలుచోట్ల దసరా వేడుకలు కొనసాగాయి. – సాక్షి నెట్‌వర్క్



బస్వాపూర్‌లో దసరా సంబురాల్లో విప్ గోవర్ధన్



దసరా సంబురాల్లో ఎమ్మెల్యే సురేందర్



దోమకొండలో ఆయుధపూజ



కామారెడ్డిలో జమ్మిచెట్టుకు పూజలు..



ఎల్లారెడ్డిలో జమ్మిచెట్టుకు పూజలు..



లింగారెడ్డిపేటలో రావణ దహనం..



పిట్లంలో..



తాడ్వాయి జమ్మి చెట్టుకు పూజలు..



లింగంపేటలో రావణదహనం చేస్తున్న యువకులు



గిర్నితండాలో జమ్మిచెట్టుకు పూజలు..



దేవునిపల్లిలో శమీపూజ చేస్తున్న భక్తులు



గోపాల్‌పేటలో..

వైభవంగా రథోత్సవం



రథోత్సవంలో పాల్గొన్న ఆర్యవైశ్యులు

భిక్కనూరు: దసరా ఉత్సవాల్లో భాగంగా భిక్కనూరు మండలం పెద్దమల్లారెడ్డిలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధుల మీదుగా రథం ఊరేగింపు కొనసాగింది. మహిళలు మంగళహారతులతో రథానికి స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అల్లాడి సుదర్శన్, ప్రతినిధులు శ్రీనివాస్, రాజేశం, పబ్బ బాలాజీ, గోవర్ధన్, నర్సింలు, సిద్ధరాములు, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

దేవీ నమోస్తుతే..

- ముగిసిన శరన్నవరాత్రి ఉత్సవాలు
- అమ్మవారికి భక్తిశ్రద్ధలతో వీడ్కోలు

జిల్లాలో తొమ్మిదిరోజులపాటు దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగాయి. మంగళవారం అమ్మవారి శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. మహిళలు, యువతులు, చిన్నారులు దాండియాతో ఆకట్టుకున్నారు. అమ్మవారికి భక్తిశ్రద్ధలతో వీడ్కోలు పలికారు. – సాక్షి నెట్‌వర్క్



నెమ్లిలో పూజలు చేస్తున్న మాలధారులు



వెల్లనూర్‌లో దాండియా ఆడుతున్న మహిళలు



మద్నూర్‌లో..



మద్నూర్‌లోని హౌసింగ్‌బోర్డు కాలనీలో..



ఎల్లారెడ్డిలో పూజలు చేస్తున్న మదన్‌మోహన్



పెద్దకొడప్‌గల్‌లో..



దోమకొండలో నృత్యం చేస్తున్న చిన్నారులు



శోభాయాత్రలో పాల్గొన్న మాలధారులు

పట్టణాలకు దీటుగా బాన్సువాడ అభివృద్ధి

బాన్సువాడ రూరల్: పెద్దపెద్ద పట్టణాలకు దీటుగా బాన్సువాడ అభివృద్ధి సాధిస్తున్నదని స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బాన్సువాడలోని టీచర్స్ కాలనీలో నిర్మించనున్న విష్ణుప్రియ అపార్ట్‌మెంట్ బ్రోచర్లను డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి, నాయకులు శంభురెడ్డి, సురేందర్‌రెడ్డి, జంగం గంగాధర్ తదితరులతో కలిసి సోమవారం ఆయన ఆవిష్కరించారు. బస్టాండ్, ఆస్పత్రులు, దుకాణ సముదాయాలకు దగ్గరలో నిర్మిస్తున్నందున అడ్వాన్స్ బుకింగ్స్ వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మోహన్‌నాయక్, పిట్ల శ్రీధర్, అంజిరెడ్డి, కృష్ణారెడ్డి, జుబేర్, బాడి శ్రీనివాస్, హకీమ్, బాబా తదితరులు పాల్గొన్నారు.



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న స్పీకర్ పోచారం

రాజగోపురం నిర్మాణానికి విరాళాలు

దోమకొండ: మండల కేంద్రంలోని చాముండేశ్వరి ఆలయ రాజగోపుర నిర్మాణానికి పలువురు దాతలు సోమవారం విరాళాలు అందజేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు పాలకుర్తి శేఖర్ తెలిపారు. గ్రామానికి చెందిన పులబోయిన మేస్త్రి శంకర్ రూ.10,016, కుంచాల శివరాములు, భారతి దంపతులు రూ.9011 అందజేశారన్నారు. వీరితో పాటు గాజులపల్లి బాలచంద్రారెడ్డి అమ్మవారికి 18 తులాల వెండి, బోడ పండరి కుమారుడు ప్రసాద్ పది తులాల వెండిని అందజేసినట్లు తెలిపారు. పన్యాల ఇంద్రసేనారెడ్డి దంపతులు 1.2గ్రాముల ముక్కుపోగును అందజేశారు. కార్యక్రమంలో ఆలయకమిటీ డైరెక్టర్లు రాజయ్య, నవీన్, రాజనర్సు, ఎంపీపీ శారద, జెడ్పీటీసీ తిర్మల్‌గౌడ్, సర్పంచ్ అంజలి, సీడీసీ చైర్మన్ ఐరేని నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



దాతలను సన్మానిస్తున్న కమిటీ సభ్యులు

స.హ. చట్టాన్ని ఉపయోగించుకోవాలి

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : సమాచార హక్కుచట్టాన్ని ప్రతి ఒక్కరూ ఉప యోగించుకోవాలని చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ సలీం అన్నారు. తాడ్వాయి పోలీసుస్టేషన్‌లో సమాచారహక్కుకు సంబంధించిన కరపత్రాలను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ పోలీసుస్టేషన్‌లో ఎఫ్ఆర్ చార్జిషీట్‌లను సైతం సహ చట్టం ద్వారా పొందవచ్చన్నారు.పేదవాడికి సహ చట్టం వజ్రాయుధమని అన్నారు. సహ చట్టం దరఖాస్తు, అప్పీల్ విధానాన్ని వివరించారు. కార్యక్రమంలోపోలీసు సిబ్బంది, సహచట్టం ప్రతినిధులు అలీముద్దీన్, లతీఫ్, బాటియా, శ్రీనివాస్, రాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎంఏ సలీం

రోగులకు పండ్లు పంపిణీ

కామారెడ్డి టౌన్: రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిలో మంగళవారం ప్రపంచ పోలియో నిర్మూలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలియోపై అవగాహన కల్పించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులు, బాలింతలు, చిన్నారులకు బిస్కెట్లు, పండ్లు పంపిణీ చేశారు. పోలియోరహిత సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని క్లబ్ అధ్యక్షుడు పోలబోయిన సత్యం అన్నారు. కార్యక్రమంలో వైద్యులు సుజాత, విజయకుమార్, హెడ్ నర్సులు, రోటరీ క్లబ్ కార్యదర్శి రాజనర్సింహారెడ్డి, ప్రతినిధులు సుధాకర్, నంగునూరు కాశీనాథం, గరిపెల్లి ధనుంజయ, నాగభూషణం, కైలాస చంద్రశేఖర్, కృష్ణమూర్తి, రమణ, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కేంద్ర ఆస్పత్రిలో పండ్లు, బిస్కెట్‌ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న రోటరీ క్లబ్ ప్రతినిధులు

ఇంటింటా మేనిఫెస్టో పంపిణీ



భిక్కనూరు/బీబీపేట: కామారెడ్డి నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి కాటిపల్లి వెంకటరమణారెడ్డి రూపొందించిన తన సొంత మేనిఫెస్టో కాపీలను బీజేపీ నాయకులు మంగళవారం భిక్కనూర్, బీబీపేట మండలాల్లో ఇంటింటికీ పంపిణీ చేశారు. వెంకటరమణారెడ్డి చేపట్టనున్న అభివృద్ధి పనులను వారు వివరించారు. భిక్కనూర్ మండలం రామేశ్వర్‌పల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు నరేందర్‌రెడ్డి, జైపాల్, రాకేశ్, ఏక్‌నాథ్, బాల్‌లింగం, నర్సారెడ్డి, బీబీపేట మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో నక్క రాజు, రంజిత్‌గౌడ్, శివ, దేవరాజుగౌడ్, సంతోష్‌గౌడ్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే జాజాల రాక

తాడ్వాయి(ఎల్లారెడ్డి): తాడ్వాయి మండలం దే మీకలాన్‌కు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ బుధవారం రానున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మద్ది మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోపాల్‌రావు తెలిపారు. దేమీకలాన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన చాకలి ఐల మ్మ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్త లు, భారీ సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పెద్దకొడప్‌గల్(జుక్కల్): పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1999–2000 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఒకచోటికి చేరి దసరా వేడుకలను ఘనంగా నిర్వహించారు. దూరప్రాంతాల్లో ఉంటునన తామంతా ఒకేచోటికి చేరడం ఆనందంగా ఉందని వారు పేర్కొన్నారు.

సీఎం సభకు తరలిరావాలి

నిజాంసాగర్(జుక్కల్):అసెంబ్లీ ఎన్నికలప్రచారంలో భాగంగా ఈ నెల 30న సీఎం కేసీఆర్ జుక్కల్‌కు రానున్నారని, సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ నాయకులు నీలుపటేల్, సాయాగౌడ్ కోరారు. జుక్కల్‌లో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. అన్ని గ్రామాల నుంచి రైతులు, మహిళలు, యువకులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో శివానంద్‌పటేల్, రాములుసేట్ పాల్గొన్నారు.

దళితులపై దాడి బాధాకరం

బిచ్కుంద(జుక్కల్) : మూడు రోజుల క్రితం పెద్దదేవాడలో ప్రచారానికి వచ్చిన బీఆర్ఎస్ అభ్యర్థి హన్మంత్ సింధే దళిత యువకులపై దాడి చేయించడం బాధాకరమని, ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ జెడ్పీటీసీ కమల్ కిషోర్ అన్నారు. బాధితుడు సంతోష్‌తో కలిసి మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. దాడిచేసిన బీఆర్ఎస్ నాయకులపై అట్రాసిటీ కేసునమోదు చేయాలని ఫిర్యాదు చేసి రెండు రోజులవుతున్నా ఎందుకు ఎఫ్ఐఆర్ చేయడం లేదని ప్రశ్నించారు. పోలీసులు కేసునమోదు చేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. నిరుద్యోగులకు జీవనభృతి, డబుల్‌బెడ్‌రూం ఇళ్లు, మూడు ఎకరాల భూమి, ఉద్యోగాలు, దళితబంధు పథకాలతోపాటు గ్రామంలో అంబేద్కర్ విగ్రహం కోసం స్థలం ఎందుకు ఇవ్వలేదని, గ్రామాన్ని ఎందుకు అభివృద్ధి చేయలేదని ఎమ్మెల్యేను శాంతియుతంగా అడగడానికి వెళ్లిన దళితులపై బీఆర్ఎస్ నాయకులు దాడి చేశారని ఆరోపించారు. తనపై దాడిచేసిన వారిపై కేసు నమోదుచేయని పక్షంలో నిరహారదీక్ష చేస్తానని నరహరి సంతోష్ అన్నారు. ఆయన వెంట దళిత నాయకులు రమేశ్, గంగాధర్, కాడిగం మధు, నరహరి హన్మంతు తదితరులున్నారు.



మాట్లాడుతున్న నాయకులు, బాధితుడు

విచారిస్తున్నాం

కేసు విషయమై ఎస్సై మురళిని వివరణ కోరగా.. ఇరువర్గాలు ఫిర్యాదు చేశాయని, అన్ని కోణాల్లో విచారిస్తున్నామని ఎస్సై తెలిపారు. ఎన్నికల ప్రచారానికి వస్తున్న అభ్యర్థిని రాకుండా రోడ్డుకు అడ్డంగా నిలబడడంతో నిరసనకారులపై సుమోటోగా కేసు నమోదు చేశామన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం రోడ్డుపై ధర్నాలు, నిరసనలు చేయొద్దని ఎస్సై సూచించారు.

గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం

రాజంపేట: సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలపై రాజంపేట మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రచారం చేశారు. గ్రామ చావిడి నుంచి కూరెల్లివాడ, ఆంద్యాలవాడ, మెత్తల్‌వాడ, పిట్లగైను వరకు కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాజంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు యాదవరెడ్డి, సీనియర్ నాయకులు కే వీరన్న, కే బాలకిషన్, సుధాకర్‌రెడ్డి, అక్బర్, మండల యూత్ అధ్యక్షుడు అంకం కష్టారావు, రాజంపేట పట్టణ అధ్యక్షుడు రంగ గంగాధర్‌గౌడ్, బీసీ సెల్ అధ్యక్షులు సిద్ధిరాములు, బెస్త చంద్రం, ఎన్ఎస్‌యూఐ మండల శాఖ అధ్యక్షుడు జమీల్ పాల్గొన్నారు.



రాజంపేటలో ప్రచారం చేస్తున్న నాయకులు